# జాతీయస్థాయి కాలిగ్రఫీ పోటీలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తనయుడు ఎంపిక


జివితేష్

విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త : తండ్రికి తగ్గ తనయుడిగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తనయుడు జివితేష్ జాతీయస్థాయి కాలిగ్రఫీ పోటీలకు ఎంపికయ్యారు. చిన్నతనం నుండి కష్టపడి జిల్లాకు అధికారి అయిన తండ్రి అడుగుజాడలలో నడుస్తూ విజయవాడ నలంద విద్యానికేతన్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న జివితేష్ ఒలింపియాడ్ జాతీయ స్థాయి కాలిగ్రఫీ పోటీలకు ఎంపికైనట్లు హ్యాండ్ రైటింగ్ ట్రైనర్స్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ మెహబూబ్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి కాలిగ్రఫీ చేతివ్రాత నిపుణులు భువనచంద్ర సూచనల మేరకు దేశవ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది విద్యార్థులు పాల్గొనే కాలిగ్రఫీ పోటీలకు రాష్ట్ర స్థాయిలో 14 వేల మంది హాజరవ్వగా జివితేష్ ప్రథమస్థానం సాధించి పోటీలకు ఎంపికై పలువురు అధికారులు, ఉద్యోగుల అభినందనలు పొందారు.

# ఈనెల 26 నుంచి కెనరాబ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ 19వ త్రైవార్షిక జాతీయస్థాయి మహాసభలు

## -మంగళగిరిలో 3రోజులపాటు నిర్వహణకు భారీఏర్పాట్లు

విజయవాడ, నవంబర్23, ప్రభాతవార్త: కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ 19వ త్రైవార్సిక జాతీయస్థాయి మహాసభలు ఈనెల 26,27,28 తేదీల్లో మంగళగిరి సమీపంలోని సికె కన్వెన్షన్ హాలులో జరగనున్నాయి.. ఈ సభల్లో పాల్గొనేందుకు దేశనలుమూలల నుంచి ఎలక్టెడ్ డెలిగేట్స్ హాజరుకానున్నారు. ఈసభల సందర్భంగా విజయవాడలోని హోటల్స్‌లో భారీ మొత్తంలో గదులు, వసతి కోసం ఏర్పాటు చేశారు.. తెలుగు వ్యక్తి, యువ నాయకుడు జనరల్ సెక్రటరీ ఆఫ్ కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ అయిన రవి కుమార్ ఆధ్వర్యంలోఎండి అండ్ సిఇఒ ఆఫ్‌కెనరా బ్యాంకు ఎల్‌వి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా మరెందరోఅతిరథ మహారథుల మధ్య ఈ సభలుఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు ముమ్మరంచేశారు.. కెనరా బ్యాంకు ఆఫీసర్స్ ఐక్యతకు చిహ్నంగా, పారదర్శకతకు ప్రతిరూపంలో, సమస్యకు సమాధానంతో ఎల్లవేళలా ఆఫీసర్స్ శ్రేయస్సు కోరుకునే సిబిఓఏని కేరింగ్ బ్రదర్ ఆఫ్ ఆల్ కెనరైట్స్ అని వర్ణించుకుంటారు.. ఆఫీసర్స్ యొక్క జీవన శైలికి అనువుగా, మేనేజ్‌మెంట్ లక్ష్యాలు చేరుకునేలా ఈ సభల్లో కొన్ని తీర్మానాలు చేయనున్నారు.. ఈ కార్యక్రమంలోకెనరా బ్యాంకు ఆఫీసర్స్ నృత్యప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడ ప్రత్యేక ఆకర్షణ కానున్నాయి.




# 65వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు

## - రాష్ట్రం నుండి 150మంది షూటర్లు

విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త :నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) 65వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ నిర్వహించనుంది. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి 150 మందికి పైగా షూటర్లు రైఫిల్, పిస్టల్ మరియు షాట్‌గన్ (స్కీట్ అండ్ టాప్) వివిధ షూటింగ్ విభాగాల్లో పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సభ్యులుగా ఉన్నవారు సబ్‌యూత్, యూత్, పురుషులు, మహిళలు, సీనియర్ పురుషులు, మహిళలు మిశ్రమ జట్లలో షూటింగ్ చేస్తున్నారు. భారతదేశంలో వివిధ ప్రదేశాల్లో నిర్వహించే ఈ పోటీలు గోరేగావ్, బోపాల్‌లో 20 నవంబర్ నుండి డిసెంబర్ 12 వరకు కేరళలోని తిరువనంతపురం నుండి వట్టియూర్కవులో నవంబర్ 20 నుండి డిసెంబర్ 10 వరకు న్యూఢిల్లీ నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహింపబడతాయి. డి.రాజ్‌కుమార్ తిరువనంతపురం అండ్ బోపాల్‌కు టీమ్ మేనేజర్‌గా బృందంతో పాటు పాల్గొనున్నారు. పిస్టల్ ఈవెంట్‌కు ముఖేష్ నెలవల్లి, రైఫిల్ ఈవెంట్‌లో మద్దినేని ఉమామహేష్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ పోటీల్లో వీరు ఆంధ్రప్రదేశ్ మంచి పతకాలు సాధించాలని రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఏపి అధ్యక్షుడు సలలిత్ తొట్టెంపూడి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

లాలుపురం(గుంటూరు), నవంబరు 23, ప్రభాతవార్తః కార్తీక మాసం చివరి రోజు బుధవారం నగరంతో పాటుగా శివారు ప్రాంతాల్లోని పలు శివాలయాలు కిక్కిరిశాయి. లాలుపురంలోని శ్రీ





అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకాన్ని కొనసాగించారు. సాయంత్రం కర్పూర జ్యోతి వెలిగించారు. అనంతరంభారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ఛైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ తన్నీరు సత్యనారాయణ పర్యవేక్షించారు. అలాగే నల్లపాడు, ఏటుకూరు, పొత్తూరు, తురకపాలెం, అంకిరెడ్డిపాలెం, మల్లవరం, గోరంట్ల శివాలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక అలంకారాన్ని ఏర్పాటు చేశారు. నల్లపాడు శివాలయంలో ఉజ్జయిని మహాకాళేశ్వర్ అలంకారాన్ని ఏర్పాటుచేసినట్లు ఆలయం ప్రధాన అర్చకులు పవన్‌కుమార్‌శర్మ తెలిపారు.

# రెండు ట్యాంకర్లు సీజ్

గుంటూరు క్రైం, నవంబరు 23, ప్రభాతవార్తః ఒకే నెంబరుతో తిరుగుతున్న రెండు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ట్యాంకర్లను బుధవారం రవాణాశాఖ అధికారులు సీజ్ చేశారు. పైగా అవి నకిలీ నెంబర్లు కావడం విశేషం. గుంటూరు జిల్లా పరిధిలో ఉప రవాణాశాఖ కమీషనర్ కరీం ఆధ్వర్యంలో అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఒకే నకిలీ నెంబరు ప్లేటుతో తిరుగుతున్న రెండు సెప్టిక్ క్లీనింగ్ ట్యాంకర్లను ఎంవీఐ అనిల్‌కుమార్ గుర్తించి వాటిని సీజ్ చేశారు. ఇలా అక్రమ మార్గాలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొంటామని ఉప రవాణా కమీషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# 25 నుంచి టెన్త్ ఫీజులు చెల్లించవచ్చు

గుంటూరు విద్య, నవంబర్ 23, ప్రభాతవార్త : మార్చి-2023లో నిర్వహించే టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈనెల 25నుంచి డిసెంబర్ 10వ తేది వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆలస్య రుసుము రూ.50లతో డిసెంబర్ 11నుండి 20వ తేదీవరకు,రూ.200లు ఆలస్య రుసుముతో డిసెంబర్ 21నుంచి 25వ తేదీ వరకు,రూ.500లతో ఆలస్య రుసుముతో డిసెంబర్ 26నుండి 30వ తేది వరకు చెల్లించవచ్చని వివరించారు.

# శైవక్షేత్రంలో ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు



తుళ్లూరు, నవంబర్11, ప్రభాతవార్తః కార్తికమాసపు చివరి రోజున తాళ్లాయిపాలెం శైవక్షేత్రంలో బుధవారం శివస్వామి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయగా తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే శ్రీదేవికి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శైవక్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు, మహిళలు అక్కడ ఉన్నవారు ఆసక్తితో తిలకించారు. దేవాలయంలో ఉన్న కోటిలింగాలను దర్శించుకున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఎమ్మెల్యే శ్రీదేవిని సన్మానించారు. శైవక్షేత్రం దేవుడిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని వేడుకోవడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు.

# విజయవాడ వార్త

# యార్డుకు 33వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,నవంబర్ 23,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 33,403 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 33,186 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,872 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 27,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,000నుంచి 27,500 వరకు,341 నంబర్ రకం రూ.12,000 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,000వరకు, బాడిగి రూ.13,000 నుంచి 27,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

## ఇళ్ల నిర్మాణం వేగవంతానికి

# ప్రతి శనివారం హౌసింగ్ డే

**గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ ఆదేశం**

**గుంటూరు, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ప్రతి శనివారం హౌసింగ్ డే పాటించి సంబంధిత శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో అజయ్‌జైన్, నవరత్న పథకాల ప్రభుత్వ సలహాదారు శామ్యూల్, జిల్లా కలెక్టర్ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్‌కీర్తిచేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, హౌసింగ్ సిఎండి శివ ప్రసాద్‌తోకలిసి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలు, పీఎంఏవై గ్రామీణ ఇళ్ల నిర్మాణల పురోగతిపై ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు,రెవెన్యూ, ఎమ్డీఓలు, హౌసింగ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలోజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో పేదలందరికీ ఇళ్ల పథకంలో69,312 ఇళ్లు మంజూరు అయ్యాయని, 64,975 ఇళ్లు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి 63,745 ఇళ్లు గ్రౌండింగ్ చేయటం జరిగిందన్నారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామీణస్థాయి వరకు ఉన్న అధికారులు, ఉద్యోగులతో నిరంతరం సమీక్షించటం జరుగుతోందన్నారు. లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు పరిశీలించటం తోపాటు ప్రతి బుధవారం అధికారులతోసమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ చివరి నాటికి జిల్లాలో మంజూరుచేసిన ఇళ్లను నూరుశాతం గ్రౌండింగ్ చేయాలని, బేస్మెంట్ లెవల్‌లో ఉన్న ఇళ్లలో 10శాతం ప్రతి వారం స్టేజ్ కన్వర్షన్ చేయాలని, డిసెంబర్ 21న నాటికి మండలంలో ఒక లేఅవుట్ లోని నూరుశాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారంచర్యలు తీసుకుంటు న్నామని స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్‌కు కలెక్టర్ వివరించారు. అజయ్ జైన్ మాట్లాడుతూ, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఇంటిస్థలం ఇవ్వటంతోపాటు, ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30లక్షలు మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేశారన్నారు.. వీటిలోమొదటి విడతలో దాదాపు21 లక్షల ఇళ్ల నిర్మాణాలను కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు. దేశంలోమొత్తంలోని 26 రాష్ట్రాల్లో దాదాపుఒక కోటి పది లక్షల ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరుచేస్తే మన రాష్ట్రంలోనే 21 లక్షల ఇళ్లనుకేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. నవరత్నాలు ప్రభుత్వ సలహాదారు శామ్యూల్ మాట్లాడుతూర, పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించాలని దివంగత సిఎం వైఎస్ రాజశేఖరెడ్డి గృహనిర్మాణాల శాఖ ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తే. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పది అడుగులు వేసి ప్రతి ఒక్కపేదవానికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇంటిస్థలం అందించి ఇళ్లు నిర్మించిఇస్తున్నారన్నారు. అనంతరం లేఅవుట్‌ల వారీగా ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. సమావేశంలోహౌసింగ్‌పీడీ విఎస్ సాయినాద్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ బ్రహ్మయ్య, డిఆర్డీఏ పీడీ హరిహరనాధ్, మెప్మా పీడీ వెంకటనారాయణ, ఎంటిఎంసి కమిషనర్ శారద, లీడ్ బ్యాంకు మేనేజర్ ఈదర రాంబాబు ,తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, హౌసింగ్, పంచాయతీరాజ్, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




బుధవారం గుంటూరు కలెక్టరేట్‌లో 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' నిర్మాణాల పురోగతిపై సమావేశం నిర్వహించిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, నవరత్నాలు పథకాలు ప్రభుత్వ సలహాదారు శామ్యూల్, చిత్రంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి




సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

# ఇకపై విద్యార్థి అటెండెన్స్ యాప్ లాక్?

గుంటూరు విద్య, నవంబర్ 23, ప్రభాతవార్త : ప్రతిరోజూ ఉదయం 10.45గంటలకు పాఠశాల హాజరు యాప్ లాక్ చేయాలని రాష్ట్రస్థాయిలో నిర్ణయం తీసుకోబడిందని తెలుస్తుంది.లాక్ అయ్యాక మరుసటి రోజు ఉదయం ఓపెన్ అవుతుంది.కాబట్టి ఉదయం 10.45గంటల తర్వాత హెచ్ఎంలు ఇక తమ విద్యార్థుల హాజరును సబ్మిట్ చేయలేరు.అందువల్ల ప్రతిరోజూ ఉదయం 10.30గంటల్లోపు విద్యార్థుల హాజరు ప్రక్రియను పూర్తిచేయాలని ప్రైవేట్ పాఠశాలలతో సహా అందరూ హెచ్ఎంలను ఆదేశించనున్నట్లు తెలియవస్తుంది.

# ఆకట్టుకున్న వీణా నాదార్చన

గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని శ్రీ శారదా నికేతన్ ప్రాంగణంలో శ్రీ శారదా నికేతనం పూర్వ విద్యార్థిని సంఘం వారి నిర్వహణలో శ్రీ శారదానికేతన్ శతాబ్ది మహోత్సవాలు బుధవారం సాయంత్రం ఉల్లాసంగా జరిగాయి.ఈ సందర్భంగా జరిగిన సభా కార్య క్రమాన్ని ప్రముఖ సినీదర్శకులు,సంస్థ సలహాదారు తమ్మారెడ్డి భరద్వాజ్ జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు.తిరుప్పావై అమృత వర్షిణి,శ్రీ శారదానికేతన్ శరత్ జ్యోత్స్న డాక్టర్ కోగంటి శ్రీ రంగనాయకి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ భారతీ సంగీత నిలయం వ్యవస్థాపకులు,వైణిక విద్వన్మణి,వీణ రాగ ప్రపూర్ణ అంపెరాయని భారతీదేవి వీణ నాదార్చన విద్యార్థులను అలరించింది.కర్నాటిక్ సంగీతంతో పాటు అనేక అలనాటి సినీగీతాలను వీణపై పలికించి విద్యార్థులను ఉత్సాహపరిచారు.వీరికి మృదంగంపై జగన్మోహిని చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.




# నాణ్యమైన వైద్యానికి సూట్స్‌కేర్ నెట్‌వర్క్ కృషి

**గుంటూరు మెడికల్, నవంబర్ 23, ప్రభాతవార్త :** నాణ్యమైన వైద్యానికి సూట్స్ కేర్ నెట్‌వర్క్ కృషి చేస్తుందని చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిని ్సపాల్ డాక్టర్ రంగారావు పేర్కొన్నారు.చలపతి ఇనిస్టిట్యూట్‌తో సూట్స్ కేర్ నెట్‌వర్క్ హెల్త్ పార్ట్నర్‌గా ఒప్పందం కుదిరింది.ఈ సందర్భంగా డాక్టర్ రంగారావు మాట్లాడుతూ వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తెస్తూ అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం తీసుకొనిరావడానికి సూట్స్ కేర్ నెట్‌వర్క్ కృషిచేస్తుందన్నారు.ఈ హెల్త్ పార్ట్నర్ భాగస్వామ్యంతో కాలేజీ విద్యార్థులకు వైద్యపరమైన సేవలతోపాటు కాలేజీలో వైద్య పరమైన అవగాహన కార్యక్రమాల నిర్వహణ,నెలకు ఒకసారి మెడికల్ క్యాంప్ నిర్వహించడమే కాకుండా విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలను సూట్స్ కేర్ నెట్‌వర్క్ అందిస్తుందన్నారు. సూట్స్ కేర్ నెట్‌వర్క్ జనరల్ మేనేజర్ మొహమ్మద్ భాష మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థి దశనుండే ప్రతిఒక్కరూ వారి ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని సూచించారు.ఎటువంటి చిన్న ఇబ్బంది వచ్చినా వైద్యుల సలహాలు,సూచనలు తీసుకోవడం వలన భవిష్యత్తులో రాబోయే ఆరోగ్యపరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,మోతడక వైస్ ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాసరావు,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ వి.సుబ్బారావు,వివిధ విభాగాధిపతులు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, సూట్స్ కేర్ నెట్‌వర్క్ తరుపున ఏహెచ్‌సి డైరెక్టర్ వెంకట్,రాజ్‌కుమార్,గొల్లపల్లి లలిత్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.




# తిరువూరు ఎ కొండూరు మీదుగా హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి

## - డయల్ యువర్ డిఎం ప్రోగ్రామ్‌లో ప్రయాణీకుల వినతి

**ఎ కొండూరు, నవంబరు 23, ప్రభాత"వార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎపిఎస్ ఆర్టీసి డిపో నుండి ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు, కంభంపాడు, ఎ కొండూరు, చీమలపాడు, కృష్ణారావుపాలెం, మైలవరం, ఇబ్రహీంపట్నం మీదుగా హైదరాబాద్‌కు బస్సు సర్వీసు ప్రవేశ పెట్టాలని బుధవారం జరిగిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో మండల ప్రాంత ప్రయాణీకులు, ఉద్యోగులు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు కోరారు. ఈ డిపో నుండి పై ప్రాంతాల మీదుగా హైదరాబాద్‌కు బస్సు సౌకర్య లేకపోవడంతో ఈ ప్రాంత ప్రయాణీకులు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం మీదుగా ప్రయాణించాల్సి రావడం దూరభారం కావడంతో సకాలంలో హైదరాబాద్ చేరుకోలేకపోతున్నామని అనేక వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని, గతం నుండి మండల కేంద్రమైన ఎ కొండూరు, మైలవరం ఇబ్రహీంపట్నం మీదుగా హైదరాబాదుకు బస్సు సౌకర్యం ప్రవేశపెట్టాలని గతంలో డిఎంలకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, ఈ సారైన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో డిఎం స్పందించి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం ప్రవేశపెట్టి తమ ఇబ్బందులను, కష్టాలను, నష్టాలను తొలగించాలని ఎ కొండూరు, రెడ్డిగూడెం, గంపలగూడెం మండల ప్రాంత ప్రయాణీకులు, ఉద్యోగులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ముక్తకంఠంతో డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో బుధవారం డిఎం నిర్వహించిన కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు.

# కిడ్నీ వ్యాధి నిర్ధారణకై 50మందికి రక్త నమూనాలు సేకరణ

**ఎ కొండూరు, నవంబరు 23, ప్రభాత"వార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం మాధవరం పాఠశాలలో విజయవాడ స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధి ఉచిత శిభిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిభిరంలో డాక్టర్ అన్వేష్, సిబ్బంది పాల్గొని 50 మందికి రక్త నమూనాలు సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల వెంకట సీతమ్మ, వైకుంఠరావు, ఎంపిటిసి మెంబర్, మారెపోగు అనూష, మహేష్, ఆశ వర్కర్లు, ప్రజలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# హృద్రోగికి కేశినేని ఫౌండేషన్ ఆర్థిక సాకారం

**ఎ కొండూరు, నవంబరు 23, ప్రభాత"వార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కేశినేని ఫౌండేషన్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కేశినేని శివనాథ్ (చిన్ని) విస్తృత సేవా కార్యక్రమాలు తిరువూరు నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన ములగపాటి వెంకయ్య అనే హృద్రోగికి రూ.10వేలు ఆర్థిక సాకారం అందించారు. గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నే రవికుమార్ చౌదరి ఈ బాధితుడి ఆర్థిక ఇబ్బందులను 'చిన్ని' దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించిన 'చిన్ని' ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్, జంగా కిషోర్, మేకల జాన్ (రామారావు) సూరిశెట్టి సుబ్బారావు, బెజవాడ సాంబయ్య, మరీదు చలపతిరావు, పాగల ఆంజనేయులు, గుర్రాల నాగార్జున, పంబా గిరిబాబు, మైనార్టీ నాయకులు ఎస్‌కె బాజి, సుభాని, చెంచయ్య, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా జయంతి

**ఎ కొండూరు, నవంబరు 23, ప్రభాత"వార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు మండలంలో భగవాన్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో పుట్టపర్తి సత్యసాయిబాబా 97వ జయంతిని పురస్కరించుకొని భజన మండలి కన్వీనర్ దారా నాగేశ్వరరావు (చిన్ని) వేములపల్లి పిచ్చియ్య, దారా శ్రీనివాసరావు (ఈటివి శ్రీను) దారా శ్రీనివాస కోటేశ్వరరావు, దారా బుజ్జి (నాగేశ్వరరావు)ల ఆధ్వర్యంలో వందలాది మందికి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దారా సురేష్ ఆర్యవైశ్య ప్రముఖులు నాళ్లా రాము, జల్లేపల్లి సూరిబాబు, ముత్యం బాబు, వనమా శ్రీనివాసరావు, వనమా రాము తదితరులు పాల్గొని భక్తులకు ఇంకా ఇతరులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# లోపానికి కారణమైన జన్యువులను కనుగొన్నాం

- రీసెర్చ్ అడ్వైజర్ ప్రొఫెసర్ పీబీ కవికిషోర్

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** మానవాళిలోని విటమిన్-కె లోపానికి కారణమైన జన్యువులను మొట్టమొదటి సారిగా కొనుగొన్నామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ ప్రొఫెసర్ పీబీ కవికిషోర్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థి షాలిని రాజగోపాల్, కేరళలోని కొల్లాం అమృత విశ్వవిద్యాపీఠం అధ్యాపకుడు డాక్టర్ ప్రశాంత్ సురవాఝుల, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో డీఎస్టీ-సెర్చ్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన పరిశోధనలో విటమిన్-కె లోపానికి కారణమైన జన్యువులను కనుగొన్నారు. ఇప్పటి వరకు విటమిన్-కె లోపానికి కారణమైన జన్యువులను ఎవరూ గుర్తించలేదని.... వివిధ యూనివర్సిటీల సంయుక్త




ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా కొనుగొన్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ ప్రొఫెసర్ పీబీ కవికిషోర్ మాట్లాడుతూ డిసెక్టింగ్ విటమిన్-కె పాత్‌వేస్ ఇన్ హ్యూమన్ యూజింగ్ నెక్ట్స్ జనరేషన్ సీక్వెన్సింగ్ అనాలిసిస్ అనే అంశంపై పరిశోధన చేశామన్నారు. విటమిన్-కె లోపానికి కారణమైన జన్యువులను గుర్తించడానికి గడిచిన 2సంవత్సరాలలో దాదాపు 5 రాష్ట్రాల నుంచి సేకరించిన సాంపిల్స్‌ను పరిశీలించామన్నారు. విటమిన్-కె లోపానికి కారణమైన జన్యువులను డయాగ్నసిస్ చేసే ప్యానెల్‌ను ఇండస్ట్రీల సహాయంతో తయారుచేస్తున్నామన్నారు. ఈ ప్యానెల్‌ను ప్రజలకు వీలైనంత త్వరలో అతి తక్కువ ఖర్చుతో అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్యానెల్ అందుబాటులోకి వచ్చినట్లయితే విటమిన్-కె కలిగిన ప్రజలను సులభంగా గుర్తించవచ్చునని తెలియజేశారు. విటమిన్-కె లోపం వల్ల అల్జీమర్స్, మతిమరుపు, మూత్ర విసర్జన, రక్తం గడ్డకట్టకపోవడం వంటి జబ్బులతో పాటు అనేక రకాలైన వ్యాధులు వస్తాయన్నారు. విటమిన్-కె లోపం రాకుండా ఉండాలంటే ఆకుకూరలు, పాలకూర, మెంతికూర, చుక్కకూర, తోటకూర, మునగాకు, బచ్చలాకు, క్యాబేజి, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పరిశోధన విద్యార్థి షాలిని, రాజగోపాల్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రయోగాల పట్ల అవగాహన పెంచుకోవాలి

- జిల్లా విద్యాశాఖాధికారి శైలజ

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు సైన్సు ప్రయోగాల పట్ల కూడా ఆసక్తి కలిగి అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ సూచించారు. నేతాజీనగర్‌లోని మునిసిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఆమె పరిశీలించారు. విద్యార్థులచే రూపొందించిన వివిధ రకాల సైన్సు ప్రయోగాలను పరిశీలించిన ఆమె వాటి ఉపయోగాలు, వాటిని తయారు చేసేందుకు ఉపయోగించిన సామాగ్రి తదితరి



విషయాలను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, తల్లిదండ్రులు ఆకాంక్షలకు, ఆశాయాలకు అనుగుణంగా చదవాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా పదోతరగతి విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివితే మంచి మార్కులు తెచ్చుకోవచ్చున్నారు. పదోతరగతిలో మంచి మార్కులు తెచ్చుకొంటే ట్రిపుల్ ఐటీలలో సీట్లు సాధించవచ్చున్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి పెద్ద ఎత్తున నిధులు సమకూర్చి సహకరిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను, రాయితీలను, పథకాలను అందిపుచ్చుకొని ఉన్నతులుగా ఎదగాలన్నారు. అనంతరం ప్రభుత్వంలోకి విలీనం చేసేందుకు సిద్దంగా ఉన్నటువంటి బిఎస్ఎఫ్ ఎయిడెడ్ పాఠశాల, బాలానంద ఎయిడెడ్ పాఠశాలలను పరిశీలించారు. బాలానంద పాఠశాల పోరంబోకు స్థలంలో ఉండడం వల్ల పాఠశాల ఆవరణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని ఆమె పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి టి.సుధాకర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ తదితరులున్నారు.

# కానుకల లెక్కింపు జరిగేనా!!!

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట)లో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను ఈ నెల 24వ తేదీ లెక్కించనున్నట్లు దేవాలయం మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ దేవాలయానికి నూతనంగా ధర్మకర్తల మండలి గత నెల27వ తేదీన ప్రమాణస్వీకారం చేశారు. నూతన సభ్యులతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రమాణస్వీకారం చేయించారు. అంత వరకు బాగానే ఉంది. అదే నెలలో 29వ తేదీ జరిగిన నాగుల చవితి పర్వదినాన్ని ధర్మకర్తల మండలి, దేవాలయం అధికారులు నిర్వహించారు. దేవాలయంలోని హుండీలలో కానుకలను లెక్కించేందుకు దేవాలయం అధికారులు ఈ నెల 10వ తేదీ నిర్ణయించారు. అయితే ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాకపోవడంతో 14వ తేదీకి వాయిదా వేశారు. ఆ రోజు కూడా ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాకపోవడంతో మళ్ళీ వాయిదా పడింది. తర్వాత 19వ తేదీ లెక్కించేందుకు అధికారులు నిర్ణయించారు. అయినప్పటికీ ఆ రోజు కూడా ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాలేదు. ఈ విషయాలను గమనించిన భక్తులు, కొంత మంది పార్టీ నాయకులు ధర్మకర్తల మండలి సభ్యులకు, అధికారుల మధ్య సమన్వయం లోపమేకారణమనే ప్రచారం జరిగింది. దీంతో పంచాయితీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దగ్గరకు చేరింది. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సాక్షి భావనారాయణస్వామి దేవాలయం జరిగిన సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంలో అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తెచ్చారు. ఎమ్మెల్యే అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. అధికారులు మళ్ళీ ఈ నెల 24వ తేదీన కానుకలను లెక్కించేందుకు నిర్ణయించారు. ఇక ధర్మకర్తల మండలి సభ్యులు హాజరవుతారో..?లేదో..?చూడాల్సి ఉంది. గురువారం అయినా కానుకల లెక్కింపు జరుగుతుందా..? అనే సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ నేరం రూ.65వేలు హాం ఫట్!!

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** పట్టణంలో మసాల బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న జాలాది సుబ్బారావు బ్యాంకు ఖాతా నుంచి నగదు బదిలీ అయిన సంఘటన. బాధితుడు జాలాది సుబ్బారావు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జీబిసి రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జాలాది సుబ్బారావు మసాల,తినుబండారాల షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10వ తేదీ సాయంత్రం సుమారు 7గంటల ప్రాంతంలో ఓ యువకుడు ద్విచక్రవాహనంపై తినుబండారాలు కొనుగోలు చేసేందుకు వచ్చాడు. మసాల, గారెలు, పునుగులు, బజ్జీలు తదితరాలను రూ.300లకు కట్టించుకొన్నారు. ఫోన్ పే, గూగుల్‌పే ఉందా..? అని మసాల బండి నిర్వహిస్తున్న



మసాల బండి నిర్వాహకుడు

సుబ్బారావును అడిగాడు. ఫోన్‌పే ఉందని సుబ్బారావు సమాధానం చెప్పాడు. అప్పుడు ఆ యువకుడు నా ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. నీ ఫోన్ ఒకసారి ఇవ్వు నా స్నేహితునికి ఫోన్ చేసి నీకు ఫోన్‌పే చేయిస్తాను అని సుబ్బారావు వద్ద ఫోన్ తీసుకొన్నాడు. స్నేహితునితో మాట్లాడుతున్నట్లుగా మాట్లాడి, ఫోన్ పేలో రూ.300లు మా స్నేహితుడు పంపించాడు అని చెప్పి, ఫోన్‌పేలో మెసేజ్ చూసుకొనేలోపే ద్విచక్రవాహనాన్ని స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయాడు. ఆ తర్వాత సుబ్బారావు మెసేజ్ చూడగా సుబ్బారావు బ్యాంకు ఖాతాలో నుంచి రూ.65వేలు మనీ ట్రాన్స్‌ఫర్ అయినట్లు తేలింది. దీంతో సుబ్బారావు లబోదిబోమనగా చుట్టుప్రక్కల ఉన్న యువకులు కొంత మంది వచ్చి జరిగిన విషయాన్ని తెలుసుకొని వెంటనే సైబర్ క్రైం నెంబరు 1930కు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో సైబర్ నేరం కింద పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. దర్యాప్తులో ఐడీఎఫ్‌సి బ్యాంకు చత్తీస్‌ఘడ్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు సైబర్ క్రైం పోలీసులు గుర్తించారు. ఈ విషయమై సుబ్బారావు అర్బన్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలకు నేక్ ఏ గ్రేడ్

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలకు నేక్ ఏ గ్రేడ్ వచ్చిందని కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి బుధవారం తెలిపారు. సెప్టెంబర్ 19,20తేదీలలో నేక్ టీమ్ కళాశాలను సందర్శించి కళాశాలలోని వసతులను, నిర్వహణాతీరును పరిశీలించి ఏ గ్రేడ్‌ను ఇచ్చినట్లు తెలిపారు. నేక్ టీమ్ విద్యాబోధన గురించి విద్యార్థుల అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. నేక్ ఏ గ్రేడ్ వచ్చినందున అటానమస్ వెళ్ళేందుకు కళాశాలకు అర్హత లభించిందని మస్తాన్ చౌదరి చెపాపరు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఓటర్ల నమోదుపై అవగాహన సదస్సు

**కర్లపాలెం, నవంబర్23, ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండిన వారందరికి ఓటు హక్కు కలి ్పంచే విధంగా బిఎల్వోలు చర్యలు తీసుకోవాలని తహశీల్దార కేశవ నారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బిఎల్‌వోలతో సమీక్షా సమావేశాని ్ననిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహం అయ్యి వేరే



గ్రామానికి వెళ్ళిన వారి ఓట్లు అలాగే 18 సంవత్సరాలు నిండిన వారి ఓట్లపై బిఎల్‌వోలకు ఫారం-6, ఫామ్-7.9 ల పై అవగాహన కల్పించారు. అనంతరం బిఎల్ఓ లందరూ కేంద్ర ఎన్నికల కమీషన్ విధించిన ఎన్నికల నయమాలు అనుసరించి ఓటర్ల నమోదు సవరణలు అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎలిషాబాబుతదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల నియోజకవర్గంలో ప్రారంభమైన తెదేపాలో కి చేరికలు

**బాపట్ల, నవంబర్23, ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లో కి చేరికలు ప్రారంబమయ్యాయి. ప్రభుత్వం పై వ్యతిరేకతే కారణమంటున్న టిడిపి పార్టీ శ్రేణులు, నియోజకవర్గంలో ఎన్నికల హాడావుడి ప్రారంబమైదనే చెప్పాలి. ఇప్పటి వరకు ఒక ఎత్తు, ఇప్పటి నుంచి మరోక ఎత్తు అన్నట్టుగా ఉంది నియోజకవర్గంలో టిడిపి పార్టీ నాయకుల పనితీరు. ఎపిలో ముందస్తు ఎన్నికలు జరుగు తాయనే ప్రచారం జరగటంతో అన్ని పార్టీల్లో ఎన్నికల జ్వరం(ఫీవర్)ప్రారం బమైంది. ఇందులో బాగంగా నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జ్



వేగేశన నరేంద్రవర్మ అధ్వర్యంలో పార్టీ నాయకులు ఉత్సాహంతో ముందుకు వెలుతున్నారనే చెప్పాలి. దీనిలో బాగంగానే పట్టణంలోని 8వ వార్డుకు చెందిన ముస్లీం సోదరులు, మహిళలు సుమారు 30 మంది కి పైగా టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అద్వర్యంలో పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రాష్టంలో ప్రభుత్వం పట్ల ప్రజావ్యతిరేకత ఎక్కుగా ఉందన్నారు. టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతకు అకర్షితులై అనేక మంది టిడిపిలో చేరుతున్నారన్నారు. పార్టిలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉండటంతో పాటు తగిన ప్రాదాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన ముస్లీం మహిళకు, సోదరులకు ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అద్యక్షులు జి.శ్రీనివాసరావు, పార్టీ మైనార్టీ నాయకులు ఫరీద్ మస్తాన్, తాహీర్, ఖాలేషా, ఖాన్, మస్తాన్, వలి, షేక్ రిజ్వానా, అబ్రార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల సమీపంలో యువకుని మృతి

**రేపల్లే, నవంబర్23, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు సమీపంలో ఒక వ్యక్తి మృతి చెందినసంఘటన బుధవారం చోటు చేసుకుంది, పోలీసులు కధనంప్రకారం భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామానికి చెందిన బోరుగడ్డ వాసు (42) స్థానిక ప్రభుత్వ వైద్యశాల సమీపంలో మృతి చెంది ఉన్నాడని తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చినపిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు..పోస్టు మార్టమ్ నిమిత్తం రేపల్లే ప్రభుత్వ వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు.

# ఘనంగా భగవాన్ శ్రీసత్యసాయిబాబా 97వ జయంతి

**రేపల్లె, నవంబర్23, ప్రభాతవార్త:**

భగవాన్ శ్రీసత్యసాయిబాబా 97వ జయంతి సందర్బంగా రెపల్లే పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ కాకుమానుగురు బ్రహ్మేశ్వర రావు అధ్వర్యంలో రెపల్లే 4,5 వార్డుల కమిటి అధ్వర్యంలో వృద్ధాశ్రమం నందు సంఘ గౌరవ



సలహాదారులైన కూరపాటి మధుసూధనా చార్యులు సహాకారంతో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెపల్లేపట్టణ విశ్వబ్రాహ్మనసంఘం సభ్యులు రావూరి చంద్రశేఖర అచారి, అలమండ సత్యనారాయణ, మాచర్ల ఫణికుమార్, నూతల పాటి క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగినిల సమస్యల పరిష్కారం కోసం ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ

**బాపట్ల, నవంబర్23, ప్రభాతవార్త:**

ప్రభుత్వ కార్యాయాల్లో మహిళా ఉద్యోగునిలకు భద్రత కల్పించటం కోసం జిల్లా కలెక్టర్ విజయకృష్ణణ్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని డిఆర్ఓ లక్ష్మిశివజ్యోతి తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా రెవిన్యూ అధికారి కార్యాలయంలో బుధవారం నూతనంగా ఏర్పాటుచేసిన ఇంటర్నల్ కంప్లైట్ కమిటి తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తోటి ఉద్యోగులు వేదిస్తున్నారంటూ పంచాయితీ శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని పోలీసులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పోలీసు



శాఖ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమాచారం అందటంతో స్పందించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ దీనిని సుమోటోగా తీసుకుని బాపట్ల జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లోని మహిళా ఉద్యోగినుల సమస్యలను పరిష్కరించే దిశలో బాగంగా ఇంటర్నల్ కంపై ్లంట్ కమిటిని మహిళా అధికారులతో ఏర్పాటు చేసి విచారించాలని అదేశించారన్నారు. ఈ కమిటి చైర్మన్‌గా జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఎస్ విజయమ్మ, వైద్యవిధానపరిషత్ జిల్లా కో ఆర్డినేటర్ కె.విజయమ్మ, జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఉమాలు ఉంటారన్నారు. వేదింపులకు గురైన బాధిత మహిళా ఉద్యోగినికున్యాయం చేస్తామన్నారు. వేదించే వారిపై కూడా చట్టపరమైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగినిల విధులకు ఎటువంటి అవాంతరాలు కల్గకుండా జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తారన్నారు. బాదితురానికి కమిటి విచారించిన తరువాత నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయటం జరుగుందని ఆమె తెలిపారు.

# 25న దివ్యాంగులు వార్షికోత్సవ సభ

**పిట్టలవానిపాలెం,, నవంబర్23, ప్రభాతవార్త:**

ప్రపంచ దివ్యాంగుల ధినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25వ తేదిన బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో వారోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు జిల్లా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు గోగిన ఆదిశేషు తెలిపారు. మండల పరిదిలోని పిట్టలవానిపాలెంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదిన ఉదయం 10.30 గంటలకు అంబేద్కర్ భవన్‌లో జరిగే మహాసభ విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగుల అన్నదమ్ముల్లు, అక్కచెల్లిల్లు అందరూ పాల్గొనాలన్నారు. అదే విధంగా ఆర్టీసి పాస్ కావల్సిన వారు సదరన్ క్యాంపు సర్టిఫికెట్, ఐడెంటిటీ కార్డు, అధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకుని వాటితో పాటు ఒక ఫోటో రూ. 100 తీసుకుని పాత అర్టీసీ కార్డు తీసుకుని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పివిపాలెం మండల దివ్యాంగుల అద్యక్షులు కేసని కోటేశ్వరరావు, మన్యం గుడారి, కేశన సుబ్బారావు,, భూలక్ష్మి, గంగమ్మ, పద్మావతి, ఈపూరు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# పెనుమాకలో బాదుడే బాదుడు కార్యక్రమం

**మంగళగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త :**

మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలపై జగన్ ప్రభుత్వం వేసిన పన్నుల భారం గురించి లోకేష్ వివరించారు. ఇటీవల మరణించిన టిడిప కార్యకర్తల ఇంటికివెళ్ళి లోకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో గెలిస్తేకొండ ప్రాంతాల్లో నివశిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి ఆర్కే మోసం చేశారని ఇప్పుడు కనీసం మా ప్రాంతానికి రావడం



లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. కరెంట్ బిల్ ఎక్కువచ్చింది అనే కారణం చూపి పెన్షన్లు కట్ చేస్తున్నారు. నేను ఓడిపోయినా 12రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాని అన్నారు. ఓడిపోయినా లోకేష్ ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే ఇక గెలిస్తే ఎన్ని కార్యక్రమాలు అమలుచేస్తాడో ఆలోచించండి అని అన్నారు. పేదవాడు ఫ్యాన్ కూడా వేసుకోకూడదు. కరెంట్ బిల్లు ఎక్కువచ్చిందని పెన్షన్లు కట్ చేయడం దురా ్మర్గమని అన్నారు. తండ్రికి రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాడిని జగన్‌రెడ్డి అంటామని శివకుమార్ పెట్టిన పార్టీని కబ్జాచేసినవాడిన జగన్‌రెడ్డి అంటామని సొంత చెల్లిని గేంటేసిన వాడిని జగన్‌రెడ్డి అంటామని తల్లిని గౌరవించని వాడిని జగన్‌రెడ్డి అంటారని అంటామని లక్ష కోట్లు మింగి 16నెలలు చిప్పకూడు తిన్నవాడిని రాక్షసుడు జగన్‌రెడ్డిఅని రాక్షసుడు జగన్‌రెడ్డితో పాటు రాష్ట్రాన్ని దోచుకుంటున్న ఆ నలుగురు రెడ్లు, వీరికి మద్దతు పలుతుకున్న బ్లూ మీడియాను దండుపాళ్యం బ్యాచ్ అని విజయసాయిరెడ్డి ఫోన్ ఎపిసోడ్ దొంగ ఇంట్లో దొండ పడినట్లు ఉందన్నారు. విజయసాయిరెడ్డి ఇంట్లోనే దొంగలు పడితే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? అని అన్నారు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్, బ్రెజిల్‌లో వ్యాపారం, విశాఖ రాసలీలలు ఫోన్‌లోనే ఉన్నాయని అన్నారు. డిజిపి నుంచి కానిస్టేబుల్ వరకు సెల్‌ఫోన్ వెతికే పనిలో ఉన్నారని లోకేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షుడు అమరా సుబ్బారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, రైతు నాయకులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, పోతినేని శ్రీనివాసరావు, జానీఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టర్ సంధాని కుమార్తె సాదియా ఆల్మాస్‌కు ఆర్థికసాయం

**తాడేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :**

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో యువజనోత్సవాల సందర్భంగా మంగళగిరికి చెందిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి, వెయిట్ లిఫ్టర్ సంధాని కుమార్తె సాధియా ఆల్మాస్‌కు ఆర్థిక సహకారం అందించారు. న్యూజిలాండ్‌లో జరగబోతున్న కామన్ వెల్త్ గేమ్స్‌లో ఎంపిక కాబడిన సాధియాకు, ఆ పోటీల్లో పాల్గొనడానికి సుమారు రూ.3లక్షలు ఖర్చు అవుతుందని రోటరీక్లబ్‌కు సహాయం అడిగింది. మంగళగిరి రోటరీ క్లబ్ సౌజన్యంతో, రోటరీ క్లబ్



ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ మెంబర్ అయినటువంటి బి.జి.ఆర్ గ్రానెట్స్ డైరెక్టర్ రొటేరియన్ కార్ ్తక్ రెడ్డి ఆ మూడు లక్షల రూపాయలను మంగళగిరి క్లబ్ ద్వారా పవర్‌లిఫ్టర్ సాదియా ఆల్మాస్‌కు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ జిల్లా 3150ట్రైనర్ రత్నప్రభాకర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు త్రిపురమల్లు సతీష్‌బాబు కోశాధికారి గాజుల శ్రీనివాసరావు, క్లబ్ ట్రైనర్ అనిల్ చక్రవర్తి పాల్గొని కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొనబోతున్న సాదియా ఆల్మాస్ విజేతగా నిలవాలని స్వర్ణ పథకం గెలిచి మంగళగిరికి రాష్టానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని శుభాకాంక్షలు తెలిపారు. సాదియా ఆల్మాస్ కూడా రూ.3లక్షలు స్పాన్సర్ చేసిన జిబిఆర్ మైన్స్ అండ్ గ్రానైట్స్ వారికి మరియు రోటరీక్లబ్ ఆఫ్ మంగళగిరి వారికి కృతజ్ఞతలు తెలిపారు

# ఉచిత దృష్టి,నేత్ర యోగ చికిత్స శిబిరం

--హఠయోగి పులివర్తి కేశవ విశ్వకర్మ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

దృష్టి,నేత్ర సంబంధ అన్ని రకాల దీర్ఘకాలిక దృష్టి, చూపు దోషాలకు ఈనెల 25వ తేది నుంచి 40రోజులపాటు శాస్త్రబద్ధమైన యోగ, థెరఫీ, చికిత్స విధానాలతో పూర్తిస్థాయి ఉచిత శిక్షణా శిబిరం స్థానిక అరండల్‌పేటలోని విశ్వబ్రాహ్మణ సమాజ ప్రాంగణంలో ఉదయం 6నుంచి 7.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు హఠయోగి పులివరి ్త విశ్వకర్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్.అగ్రహారం, బండలబజారు, అహింస భారతీయ యోగ విశ్వవిద్యాలయం ఆవరణలో కార్యక్రమ ఆహ్వానపత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యోగ సాధనతోపాటు ప్రత్యేక థెరపీల ద్వారా గత 6సంవత్సరాల నుండి ఇప్పటివరకు 400మందికి పైగా లబ్ ్ధ పొందాలని పొందారని చెప్పారు. కంటికి సంబంధించిన రుద్దటాలు, నలపటాలు, మసాజ్ చేయడం వంటివి కాకుండా...ఏ మందులు వాడకుండా కన్ను, కన్ను నరములు మెదడులోని కంటి కేంద్రములకు సంబంధించిన అన్ని సమస్యలకు పూర్తి పరిష్కారం 40రోజుల శిబిరం ద్వారా నూరు శాతం ఫలితాలు పొందవచ్చని తెలియజేశారు. వివరాలకు 83319 32920, 99639 31916నంబర్లకు సంప్రదించాలని కేశవ విశ్వకర్మ తెలియజేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ కె.కొండయ్య, గురుప్రసాద్, సిహెచ్ ఏడుకొండలు, ఎం.శైలజ,ు పాల్గొన్నారు.

# విక్రమ్ ఎస్ గగనంలోకి దూసుకుపోవడం చారిత్రాత్మక ఘట్టం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :** అంతరిక్షయానంలో మరో పెద్దఅడుగు ముందుకుపడిందని, శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధనా సంస ్థ ఇస్రో రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి 550కిలోల చిన్నరాకెట్ "విక్రమ్ ఎస్" గతవారం గగనంలోనికి దూసుకుపోవడం చారిత్రక ఘట్టమని అవగాహన సంస్థ హర ్షం ప్రకటిస్తుంది. దీంతో రోదసీ రంగంలో ప్రైవేటు రంగ భాగస్వామ్యం విషయంలో మనదేశం ఒక్క ఉదుటున ముందుకు ఉరికినట్లయిందని, భారత్‌లో ప్రైవేటు రంగంలో అభివృద్ధి చేసిన మొట్టమొదటి తొలి రాకెట్ ఇదేనని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. భారత అంతరిక్ష ప్రయోగాల మార్గదర్శి విక్రమ్‌సారాభాయ్ పేరిట "విక్రమ్ ఎస్" రాకెట్‌తో సాగించిన ఈ ప్రారంభ ప్రయోగం శుభారంభంగా భావించాలని భారతీయ అంకుర సంస్థలు మరింతగా పాలుపంచుకునేలా భారత అంతరిక్ష కార్యక్రమానికి తలుపులు తెరవాలన్న కేంద్ర ప్రభుత్వ చొరవవల్ల ఇది సాధ్యమైందని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.

# పాలచౌడు భూముల్లో అపరాల సాగు చేయరాదు

- డాక్టర్ జి.కిషోర్‌బాబు

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:**

పాలచౌడు ఉన్న భూముల్లో అపరాలు సాగుచేయకూడదని జొన్న, మొక్కజొన్న పంటలను సాగుచేయాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం డాక్టర్ జి.కిషోర్‌బాబు సూచించారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో అపరాలు సమగ్ర పంట



యాజమాన్యముపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సదర్భంగా డాక్టర్ కిషోర్‌బాబు మాట్లాడుతూ మినుము, పెసరలో కొత్త రకాల గురించి వివరించారు. డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ మినుము, పెసరలో వచ్చే తెగుళ్ళు, పురుగులు గురించి సంక్రమించే కాలం, వాటి నివారణ పద్దతుల గురించి వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన ఉప్పాల శివరామకృష్ణ మినుము పంటను సందర్శించారు. పైరు చాలా ఆరోగ్యంగా ఉందని, ఆశాజనకమైన దిగుబడులు రావచ్చని చెప్పారు. మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య డాక్టర్ వైఎస్సార్ పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించి పొలంబడి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో విఎఏ డివి సుబ్బారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# వైకాపాపాలనలో ముస్లింలకు తీవ్రఅన్యాయం

**: తెదేపా ముస్లిం మైనారిటీ నేతల ధ్వజం**

**చిలకలూరిపేట, నవంబర్23, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందని టిడిపి నియోజకవర్గ ముస్లిం మైనారిటి నాయకులు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మోసపూరిత విధానాలను ప్రజలందరూ తెలుసుకోవాలని కోరారు. ముస్లిం మైనారిటీల ఖబరస్థాన్‌కు 5ఎకరాలు కేటాయిస్తానని అందులో రెండెకరాలు సొంత నిధులతో కొనిస్తానని మూడెకరాలు ప్రభుత్వ భూమినికేటాయిస్తానని మంత్రి ప్రకటించారని వారు అన్నారు. కాగా ప్రభుత్వం ఎర్పడి మూడున్నర



సంవత్సరాలు సంవత్సరాల తర్వాత రెండెకరాలు కొనిచ్చారని, మిగిలినమూడెకరాలు ఎప్పుడు కేటాయిస్తారని వారు ప్రశ్నించారు. అది కేటాయించటానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందని వారు అన్నారు. టిడిపి హయంలో నియోజకవర్గపరిధిలో ముస్లిం షాధీఖానాలు అభివృద్ధికి మాజీమంత్రి ప్రత్తిపాటి నిధులు కేటాయించారని ఈ సందర్భంగా వారు వివరించారు. గుర్రాల చావిడిలో ఉన్నఖబరస్థాన్‌కు ప్రత్తిపాటి 58 లక్షలు నిధులు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసిన ఘనత ప్రత్తిపాటికే దక్కుతుందన్నారు. అదేవిధంగా టిడిపి హయంలో మెప్మాద్వారా ఆడ బిడ్డలకు కుట్టుమిషన్లు, ముస్లింల కోసం షాదిఖానాలు, కమ్యూనిటి హాల్స్ ప్రత్తిపాటి నిర్మించారన్నారు. దుల్హన్ పథకంక్రింద 260 ముస్లిం కుటుంబాలకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. ముస్లిం కార్పోరేషన్‌కు 20వేలకోట్లు నిధులు కేటాయించామని గొప్పలు చెపుతున్న మం త్రిదుల్హన్ పథకం క్రింద ఎంతమంది లబ్దిదారులకు లబ్ది చేకూర్చారో చెప్పాలని వారు ప్రశ్నించారు. షాదీఖానాలో ఎసిలు ఎర్పాటు చేయటానికి అప్పుడు మంత్రిగా ఉన్నప్రత్తిపాటి పుల్లారావు 25లక్షల రూపాయిలు సొంతనిధులు ఇచ్చారని అవి మర్చిపోయారా అని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిపఠాన్ సమద్‌ఖాన్, రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి జరినా సుల్తానా, నియోజకవర్గ మైనారిటిసెల్ అధ్యక్షుడు షేక్ జానీభాష, పట్టణ మైనారిటి అధ్యక్షుడుషేక్ అల్లాభక్షు, మైనారిటి నాయకులు షేక్ ముల్లా కరిముల్లా, షేక్ అజారుద్దీన్, షేక్ జామాల్‌భాష, షేక్ నజీరున్నీసా బేగం, షేక్ కమాల్‌భాష, షేక్ మస్తాన్‌వలి,యస్‌యం సుభాని, షేక్ మీరావలి, షేక్ అబ్దుల్ మజీద్, షేక్ జాకీర్, సయ్యద్ రఫీ, సయ్యద్ వలి, సయ్యద్ ఫిరోజ్, షేక్ సుభాని, సయ్యద్ బాజీభాష, జిసి యూత్‌షేక్ కరిముల్లా, షేక్ సాయి, షేక్ కాలేషా, షేక్ ముజఫర్, షేక్ సత్తార్, షేక్‌టైసన్ కరిముల్లా, షేక్ షఫీ, అన్నపురెడ్డి లక్ష్మీ, షేక్ నాగూర్, షేక్ మౌలాలి, పఠాన్ వలితదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో సమస్యలున్నా అక్కడి మహిళలు ధైర్యంగా ఎదుర్కొంటారు

**: ఎన్నారై గద్దె ఇందిరాదేవి**

**చిలకలూరిపేట, నవంబర్23, ప్రభాతవార్త:** విదేశాలలో మహిళలు ఎదుర్కొంటున్న అనుభవాలను ఎన్నారై గద్దె ఇందిరాదేవి వివరించారు. బుధవారం రాత్రి స్వచ్ఛందసేవా సంస్ధ ఓయాసిస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని



ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇందిరాదేవి మాట్లాడుతూ విదేశాలలో కూడా మహిళలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, అయితే వాటిని అక్కడ మహిళలు ధైర్యంగా ఎదుర్కొంటారని వివరించారు. అదేవిధంగా విద్య ప్రాముఖ్యత గురించి సభ్యులకు వివరించారు. ఈ సమావేశానికి సంస్ధ అధ్యక్షురాలు, చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కరణం విజయ, సభ్యులు కోలా విజయలక్ష్మి, డాక్టర్ ప్రపుల్లాదేవి, డాక్టర్ మధులత, గట్టు సరోజని, మారెళ్ల ఇందిర, లంకా దర్గాదేవి, దండా విజయశ్రీ మానం శ్రీనివాసరావు, కందిమళ్ల నారాయణమూర్తి పాల్గొన్నారు. సభ ప్రారంభంలో ప్రముఖ గాయకుడు అభిషేక్ వీనుల విందైన సంగీతాన్ని అందించారు.

# మునిసిపల్ కమీషనర్ గోవిందరావుకు సాయిభారత్ ఉత్తమ జాతీయ పురస్కారం

**చిలకలూరిపేట, నవంబర్23, ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావుకు బుధవారం పట్టణానికి చెందిన జయజయసాయి ట్రస్ట్ వారి సాయిభారత్ ఉత్తమ జాతీయ పురస్కారాన్ని ట్రస్ట్ అధ్యక్షుడు పూసపాటి బాలాజి అందచేశారు. ఈ సందర్భగా బాలాజి మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు పురపాలక సంఘ కమీషనర్‌గా భాద్యత చేపట్టినప ్పటినుండి పట్టణంలో పారిశుధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఉద్యోగులు తమ విధులను



సక్రమంగా నిర్వహించేటట్లు చూస్తున్నారని. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన కారణంగాఆయనకు పురస్కారాన్ని అందచేస్తున్నట్లు బాలాజి తెలిపారు. ఈ కార్యక్రమ ంలో కమీషనర్‌తో పాటు రెవెన్యూ సెక్షన్‌లో ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తున్న షేక్ ఖాదర్‌కు ప్రశాంసాపత్రం అందచేసి చిరుసత్కారం చేయటం జరిగింది.

# పిఎంజెజెబి యోజన పథకం ద్వారా రూ 2లక్షల చెక్కు అందచేత

**చిలకలూరిపేట, నవంబరు23, ప్రభాతవార్త :** పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ పి జగదీష్ పురుషోత్తమపట్నానికి చెందిన ఏ హరినాథ్‌బాబుకు బుధవారం రూ 2లక్షల చెక్కును ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాయోజన పథకం ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ పురుషోత్తమపట్నానికి చెందిన పద్మావతి కి తమ బ్యాంకులో సేవింగ్స్ ఖాతా ఉన్నట్లు తెలిపారు. ఇటీవల ఆమె మృతి



చెందటంతో రూ 2 లక్షలు మంజూరు అయ్యాయని అవి ఆమె భర్త హరినాథ్‌బాబుకు అందచేశామని తెలిపారు. సేవింగ్స్ ఖాతా నుంచి ప్రతి సంవత్సరం రూ 436 రూపాయిలు ఆమె చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది డి మురళి, శ్రీదేవి పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్‌ఇజియస్ కార్యక్రమంపై సమీక్ష

**నాదెండ్ల, నవంబర్23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎపిడి సుధాకర్, యంపిడిఒ జాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యమంలో పలు అంశాలను ఎజెండాలో చేర్చి అమోదించట ం జరిగింది. యన్‌యంయంయస్ యాప్ ద్వారా హాజరు మరియు ఫోటోస్ అప్‌లోడ్ చేయుట, ప్రతి గ్రామ పంచాయితిలో పనులు



ప్రారంభించుట, అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు చనిపోయిన చోట తిరిగి మొక్కలు నాటించుట, రిజిష్టర్ పూర్తిచేయుట, ప్లానింగ్‌లో కొత్త పనులు గుర్తించిన వాటిని ఎస్టిమేట్స్ జనరేట్ చేసి అప్రూవల్ తీసుకోనుట, ఇన్‌వాలిడ్ ఖాతాలను, తిరస్కరించబడిన ఖాతాలను తీసివేయుట, కూలీలను 40మందిని కలిసి ఒక గ్రూప్‌గా ఎర్పాటు చేయుట, 1,2, మేస్త్రిలను ఎంపిక చేయుట తదితర అంశాలను ఎజెండాలో చేర్చారు. ఈ సమావేశంలో పైన పేర్కొన్న అంశాలు అన్ని గ్రామ పంచాయితి ఫీల్డ్ అసిస్టెంట్లకు రివ్యూ చేసి టార్గెట్స్ ఇచ్చి మరలా బుధవారంలోపు పూర్తి చేయాలని యంపిడిఒ జాకీర్‌హుస్సేన్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో ఎపిఒ పుష్పరాజు, టిఎ ముత్యాలరాజు, మరియు కంప్యూటర్ ఆపరేటర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# 68వ రోజుకు చేరిన ఉచిత అన్నా క్యాంటిన్

**సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటిన్ బుధవారం 68వ రోజుకు చేరుకుంది. స్ధానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌లో రోజూ వందల సంఖ్యలో పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని వై.వి.ఆంజనేయులు అన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# శరవేగంగా కలెక్టర్ బంగ్లా

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న కలెక్టర్ బంగ్లాను బుధవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భం గా అధికారులు మాట్లాడుతూ పెద్దచెరువు లోని బైపాస్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ బంగ్లాను జిల్లా కలెక్టర్ బంగ్లాగా నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. కలెక్టర్ స్వయంగా ఈ పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యం లో నిర్మాణంలో ఉన్న బంగ్లాను సాధ్యమై



నంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్ వెంట ఆర్‌అండ్‌బి ఇంజనీర్ రాజానాయక్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్ ఉన్నారు.

# ప్రతిభ చూపిన అధికారులకు ఎస్పీ అభినందన

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రతిభ చూపిన అధికారులను జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి బుధవారం అభినందించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏపిపిగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ పరీక్షల్లో జిల్లా జడ్జిగా ఎంపికైన దిశ డిఎస్పీ రవిచంద్ర సతీమణి ఆర్.శ్రీదేవిని జిల్లా ఎస్పీ సత్కరించారు. నేటి మహిళా లోకానికి శ్రీదేవి ఆదర్శనీయమని పేర్కొన్నారు. అదే విధంగా నేర దర్యాప్తు విభాగ డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఇంటిలిజెన్స్ విభాగానికి బదిలీ అయిన డిఎస్పీ కమలాకర్‌ను ఎస్పీ అభినందించారు. జిల్లాలో జరిగిన వివిధ నేరాలలో నిందితులను పట్టుకునేందుకు కమలాకర్



చేసిన ప్రతిభను అభినందించారు. అదే విధంగా తిరుపతిలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో, గుంటూరులో జరిగిన వైకాపా ప్లీనరీ సమావేశాల్లో విజయవంతంగా విధులు నిర్వహించిన డిఎస్పీలు విజయభాస్కరరెడ్డి, జయరాంప్రసాద్, రవిచంద్ర తదితరులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్ పాల్గొన్నారు.

# ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా సమీక్షా సమావేశం

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :** స్ధానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం పోలీస్‌శాఖ సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతం చేయాలన్నారు. ఫోక్స్ కేసులలో మహిళా పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. విచారణ సమయంలో యూనిఫాంలో ఉండకూడదన్నారు. ఏదైనా కేసుల్లో మైనర్‌లను విచారించాల్సి వస్తే వారిని పోలీస్‌స్టేషన్ బయట విచారించాలన్నారు. మహిళలను పోలీస్‌స్టేషన్‌లకు రాత్రి సమయంలో పిలిపించరాదన్నారు. ఎస్సీ



ఎస్టీ కేసుల విచారణలో అవసరమైతేనే విచారణ కొరకు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించాలన్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు అన్ని పోలీస్‌స్టేషన్‌లలో సి.సి.కెమేరాలు ఉండాలన్నారు. సమీక్షా సమావేశంలో స్టేషన్‌ల వారీగా పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయాలన్నారు. ప్రజలలో చట్టాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సి.హెచ్.విజయభాస్కరరావు, విజయభాస్కరరెడ్డి, జయరాంప్రసాద్, రవిచంద్ర, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివలింగానికి ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేటటౌన్, నవంబర్23, ప్రభాతవార్త:**

కార్తీక అమావాస్య సందర్భంగా పట్టణంలోని నరసరావుపేట రోడ్‌లో ఉన్న సాయిబాబా మందిరంలో మహశివలింగానికి బుధవారం ట్రస్ ్ట ఛైర్మన్ చల్లా విజకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామడుగు రామకృష్ణ శాస్త్రి, పవన్‌కుమార్‌లచే ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ కార్తీక అమావాస్య పురస్కరించుకొని శివలింగమునకు మహరుద్రం,



మరియు పంచామృత అభిషేకములు, విశిష్ట అలంకరణలతో ధూప దీప నైవేద్య, పంచహరతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు గోత్రనామాలతో పూజలు చేయించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు.

# ఆవాసాల పేరుతో ఎన్నో పక్షులు నివాసముంటున్న ఏళ్ళ నాటి వృక్షాలను తొలగిస్తున్న వైనం

**పెదకూరపాడు, నవంబర్ 23 ప్రభాతవార్త :**

ఆవాసాల పేరుతో ఎన్నో పక్షులు నివాసముంటున్న ఏళ్ళ నాటి వృక్షాలను తొలగిస్తున్న వైనం పెదకూరపాడు జగనన్న కాలనీలో నెలకొందని స్ధానిక నాయకులు వడ్లమూడి అప్పారావు అన్నారు. ఇరిగేషన్ ల్యాండ్ లో జరగనున్న గృహ నిర్మాణదారులకు ప్లాట్లు కేటాయించారని అందులో గత 65-70 సంవత్సరాల నాటి మర్రి వృక్షం ఉందని ఆ వృక్షాన్ని ప్లాట్లలో వేయడం ద్వారా లబ్దిదారులు వేళ్ళ నాటి వృక్షాన్ని తొలగించాడని ఒక చెట్టును నాటి పోషణ చేసి మహావృక్షంగా చేయాలంటే కొన్ని సంవత్సరా లు పడుతుందని, ఉన్న చెట్లను తొలగించడం ద్వారా కాలుష్యం



అధికమై ఆక్సిజన్ లేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రెండు తరాల నాటి చెట్టును ఒక్క రోజులో నరికివేయడం అందరికీ బాధాకరంగా ఉందని, ఒక చెట్టును నరకాలంటే ఆ చెట్టుపై ఆధారపడి జీవించే పక్షులు, కీటకాలు ఎన్నో జీవిస్తుంటాయని, ఆ చెట్టు వల్ల లభించే ఆక్సిజన్ కొన్ని వందల మంది ప్రాణాలను నిలబెడుతుందని, అలాంటి చెట్లను ప్రజలు నరకటానికి కారణం అధికారుల నిర్లక్ష్యమేని లే అవుట్లో చెట్టును తొలగించి విడిగా ప్లాట్లు వేసినట్లయితే ఏళ్ల నాటి వృక్షం నేలన కూలేదని ఆయన అన్నారు.

# శావల్యాపురం మండలంలో కలెక్టర్ పర్యటన

**శావల్యాపు రం, నవంబర్23, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్దంగా విద్యను అభ్యసిస్తే అనుకున్న లక్ష్యాలు సాధించడం కష్టతరరమే కాదని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. బుధవారం కలెక్టర్ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అధికారులతో కలిసి మతుకుమల్లి మండలపరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనంను చేశారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం శుచిగా, రుచిగా నాణ్యత ప్రమాణాలతో క్రమ తప్పకుండా అందించాలని ఆదేశించా



రు. అనంతరం వివిధ తరగతులు చదువుతున్న విద్యార్థుల పఠన సామర్ధ్యాని ్న పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు బోధన సూచనలు చేశారు. నాడు-నేడు పనులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైకాపా పాలన

**ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**ఈపూరు, నవంబర్23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైకాపా పాలన చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ల గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ పథకాలు గురించి



తెలియజేశారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు చెప్పారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైకాపా నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఊసే లేదు

**మాజీ ఎమ్మెల్యే జీ.వీ విమర్శ**

**వినుకొండ, నవంబర్23, ప్రభాతవార్త:** వైకాపా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వల్ల రాష్ట్రంలో ప్రజలు, ముఖ్యంగా పేదలు, మధ్య తరగతి వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అవినీతి, అక్రమ వైకాపాకు ప్రజలు బుద్ధి చెప్పాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 31వ వార్డు రెడ్డినగర్ నందు బాదుడే-బాదుడు కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ వార్డులోని ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా దోపిడి విధానాన్ని వివరించారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి ఊసే లేదన్నారు. పేదలు, కడుపేదలపై పన్నులు వేసి ప్రతి కుటుంబం నుంచి లక్షలు వసూలు చేస్తున్నారని విమర్శించారు.



నిత్యవసర ధరలు అదుపు చేయాల్సిన ప్రభుత్వం చెత్త పన్ను, ఇంటిపన్ను పెంపు, ఆర్టిసి, విద్యుత్ తదితర ఛార్జీలు పెంచి మరింత దోపిడి చేస్తూ పేదలకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన వ్యక్తిగత స్వార్థం కోసం అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొండ చుట్టూ భూములు చౌకగా కొనుగోలు చేసి వాటి విలువ పెంచేందుకు గిరి ప్రదక్షిణ రోడ్డు తదితర పనులు చేస్తూ మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షమీమ్, సౌదాగర్ జానీ, దాసయ్య, పత్తి పూర్ణ, వంకాయలపాట పేరయ్య, బ్రహ్మయ్య, రాఘవ, వెంకయ్య, హనుమంతరావు, మురళి, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములకు సద్ది వితరణ

**వినుకొండ, నవంబర్23, ప్రభాతవార్త:**

పట్టణంలోని పాత శివాలయంలో మాలధారణ చేసిన స్వాములకు తెదేపా సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్, ఏనుగుపాలెం సర్పంచ్ మాదినేని ఆంజనేయులు బుధవారం సద్ది ఏర్పాటు చేశారు. కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వయంగా స్వాములకు చద్ది వడి ్డంచారు. ఈ



కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందని ఆంజనేయులు అన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ చంగల్‌రాయుడుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త :**

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లా పర్యటనకు సంబంధించి జరిగిన వివాదాస్పద అంశాలపై చర్యలు తీసుకోవాలని వైకాపా న్యాయవాదుల విభాగం నాయకులు ఫిర్యాదు చేశారు. బుధవారం ఈ మేరకు వన్‌టౌన్ ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మల్లెల అశోక్, కళ్ళం శ్రీనివాసరెడ్డి, రాజా, కళ్యాణ్, సీతారామిరెడ్డి,



జయప్రకాష్ తదితరులు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ చంగల్‌రాయుడు పోలీస్ అధికారులను నా కొడుకులు అంటూ బూతులు తిడుతూ దుర్భాషలాడారని తెలిపారు. పోలీస్ అధికారులను ధూషించడంతో పాటు న్యాయవాదులపైనా నోరు పారేసుకున్నారని ఆయన పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

# జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు వాగ్దేవి కళాశాల విద్యార్థిని ఎంపిక

**నరసరావుపేట టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త :**

జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థిని దేరంగుల అమూల్య ఎంపికయ్యారు. అమూల్యను కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, ఓగూరి నాగేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడారు. తమ విద్యార్థిని అమూల్య జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.



జాతీయస్థాయిలో డిసెంబర్ 9న కేరళ రాష్ట్రంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. తమ కళాశాలలో విద్యతో పాటు ఆటలకు తగిన ప్రాధాన్యతను కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

# చోరి కేసుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## -మహిళల పై జరిగే నేరాల పై ప్రత్యేక దృష్టి సారించాలి -ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కేమెరాలు ఏర్పాటు చేయాలి

**బాపట్లరూరల్,నవంబర్23,ప్రభాతవార్త:** చోరి కేసుల నియం త్రణకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోరి కేసుల్లో సమాచారం అందిన వేంటనే నేరం జరిగిన ప్రదేశాన్ని చేరుకుని భౌతిక అదారాలు సేకరించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రత్యేక టీమ్‌ల ద్వారా చోరి సోత్తును రికవరి చేసి బాధితులకు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళ పట్ల ఏదైనా నేరం జరిగినట్లు స్టేషన్‌కు పిర్యాదు వస్తే తక్షణమే స్పందించి అ పిర్యాదు పై చర్యలు తీసుకోవాలన్నారు అనేరం స్టేషన్ పరిదిలో లేకపోయినా జిరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబందిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. మహిళలు ,మైనర్ల పట్ల జరిగే నేరాల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీసుస్టేషన్ పరిదిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలన్నారు.సిసి కేమేరాల గురించి ప్రజలకు,వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలన్నారు.ఒక సిసీ కెమెరా 10 మంది పోలీసులతో సమానమన్నారు.సిసి కేమెరాల అధారంగా కేసుల చేదన సులభతరం అవుతుందన్నారు.దిశ కాల్స్,డైల్ 100 కాల్స్ వస్తే వెంటనేస్పందించి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఘటనా స్థలం ,దూరాన్ని అదారంగా తీసుకుని తక్షణమే స్పందించని అధికారుల పై చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే వార్డు,గ్రామ సచివాలయ మహిళా పోలీసు సిబ్బంది ద్వారా సమాచారాన్ని పోందాలన్నారు.సచివాలయం పరిదిలో నివాసముండే పాత నేరస్తులు,రౌడీలు,సస్పెక్ట్‌లు,కేడీల పై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కుటుంబ తగాదాలు,స్థల వివాదాలు,ఒంటరిగా ఉంటున్న మహిళలు,శాంతి భద్రతకు విఘాతం కల్గించే సమస్యల గురించి మహిళా పోలీసు డ్యూటీ ట్రాకర్ గురించి స్టేషన్ ఎస్ఐలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.కుటుంబ తగాదాలు ,భార్యా భర్తకలు సంబందించిన పిర్యాదులు వస్తే వారికి కౌన్సిలింగ్ సెంటర్ లో కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ కుదిరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అప్పటికి వారి మద్య రాజీ కుదరని పక్షంలో కేసు నమోదు చేయాలన్నారు.కోర్టుకుసంబందించి వ్యవహారంలో అప్రమత్తంగా ఉండి బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు.కోర్టు కానిస్టేబుల్,కోర్టు మానిటరింగ్‌సిబ్బంది విదులు సక్రమంగా నిర్వహిస్తూ చార్జ్‌షీటు దాఖలు చేసి సీసీ ,ఎస్సీ,పిఆర్‌సీ నెంబర్‌లుత్వరగా పోందాలన్నారు.ప్రతి వాయిదాకు ముద్దాయిలకు,సాక్షులకు సమన్లు సర్వే చేసి వారు సక్రమంగా వాయిదాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సాక్షులను సక్రమంగా కోర్టుకు హాజరు పర్చి వారు భయం లేకుండా నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా డిఎస్పీ,సీఐ,ఎస్ఐలు తర్ఫీదు ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అనంతరం విధి నిర్వహాణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 20 మంది పోలీసు అధికారులకు ప్రసంసా పత్రాలు అందించారు.కార్తీక మాసం సందర్భంగా భక్తుకలు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ పి.మహేష్,డిసిఆర్‌బి డిఎస్‌బి,జి.లక్ష్మయ్య,బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు,చీరాల డిఎస్పీ శ్రీకాంత్,రేపల్లే డిఎస్‌పి పి.మురళీ కృష్ణ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



నేరసమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

## పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఈ.ఈ.కార్యాలయం వద్ద తెదేపా ధర్నా

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య మానవుడిని దోచుకుంటుందని, రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక దివంగత ఐపీఎస్ అధికారి ఉమేష్‌చంద్ర విగ్రహం వద్ద నుండి ఈ.ఈ.కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ 1994లో విద్యుత్ రంగం అస్తవ్యస్తంగా ఉండి తీగలపై దుస్తులు ఆరేసుకునే పరిస్థితి ఉండేదని, తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక అటువంటి పరిస్థితికి భిన్నంగా నాణ్యమైన కరెంటు ఇచ్చి రాష్ట్రంలో సంచలనం సృష్టించారని అన్నారు. పేదవాడి పక్కా గృహానికి బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి రాష్ట్ర ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నారని ఆలపాటి అన్నారు. త్వరలో జగన్మోహనరెడ్డిని ఇంటికి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ విద్యుత్ రంగం కీలకమైనదని, అలాంటి ప్రతిష్టాత్మకమైన విద్యుత్‌ను మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నెత్తిన పెనుభారం మోపుతుందని, పరిపాలన చేతకాని ప్రభుత్వంగా వాసికెక్కిందని, రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు ఒక నయాపైసా కూడా పెంచకుండా రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, పిల్లి మాణిక్యరావు, మాజీ జడ్‌పిటిసి అన్నాబత్తుని జయలక్ష్మి, మహ్మద్ ఖుద్దూస్, పెండ్యాల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## మా ఏపి 24 విభాగాలు యూనియన్

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** సినీ రంగంలో విశిష్ట సేవలందించిన వ్యక్తికి ప్రతి ఏడాది సూపర్‌స్టార్ కృష్ణ స్మారక అవార్డును ప్రధానం చేస్తామని మా ఏపి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్, 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా ప్రకటించారు. తెనాలిలోని మా ఏపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజా బ్యాలెట్ ద్వారా ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డుకు ఎవరు ఎంపిక అయ్యారో జ్యూరీ ప్రకటిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెల్లకాగితంపై వారికి ఇష్టమైన సినీ నటుల పేర్లు మూడు పంపుకోవచ్చని ఆయన తెలిపారు. ముగ్గురి పేర్లతో తెలుగు రాష్ట్రాల ప్రజలు పూర్తి చేసిన బ్యాలెట్ పేపర్‌ను మా ఏపి కార్యాలయం, ఆలపాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి 522202, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పోస్ట్ ద్వారా పంపవలసినదిగా ఆయన కోరారు. ప్రజాబ్యాలెట్‌లో ఆయా వ్యక్తుల పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తప్పని సరిగా నమోదు చేయాలని దిలీప్‌రాజా కోరారు. మా కార్యాలయానికి వచ్చిన ప్రజా బ్యాలెట్‌లో ఎక్కువ ఓట్లు వచ్చిన ముగ్గురిలో ఒకరిని సూపర్‌స్టార్ కృష్ణ స్మారక అవార్డుకు జ్యూరీ ఎంపిక చేస్తుందని ఆయన చెప్పారు. తెనాలికి చెందిన కృష్ణ జ్ఞాపకాలను మర్చిపోలేక ఈ మహోన్నత పురస్కారానికి శ్రీకారం చుట్టామని దిలీప్‌రాజా వివరించారు. మహేష్‌బాబుతో చర్చించిన అనంతరం ఎపుడు సూపర్‌స్టార్ కృష్ణ స్మారక అవార్డు పురస్కారం, తెనాలిలో జరిగే తేదిని తెలియజేస్తామన్నారు. పారదర్శకత కోస దీనికి సంబంధించిన విధి విధానాలపై జ్యూరీ ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తి చేసిందని ఆయన తెలిపారు.



## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** మండల పరిధిలోని అంగలకుదురు రైల్వే గేటు సమీపంలో బుధవారం సాయంత్రం మల్లవరపు వైష్ణవి (23)అనే మహిళ తన ఇంటిలోని గదికి లోపల గడియ పెట్టుకుని ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న సంఘటన జరిగింది. చుట్టు ప్రక్కల వారు మృతురాలిని తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లుగా నిర్ధారించడం జరిగింది. మృతురాలికి రెండేళ్ళ క్రితం వివాహం కాగా, ఏడాదిన్నర పాప ఉన్నది. దీనిపై మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేని ప్రాథమిక సమాచారం తెలిసిందని రూరల్ పోలీసులు తెలిపారు.



## ప్రముఖ హార్మోనియం, రంగస్థల కళాకారుడు చిలకా ప్రసాద్‌కు సత్కారం

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రనసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని థియేటర్‌లో సంవత్సరం పాటు జరగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా సోమవారం నుండి శుక్రవారం వరకు నేడు బుధవారం మహామంత్రి తిమ్మరుసు చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్షకులు షుమారు 300మందిపైగానే హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండుగ రోజుకొక కళాకారునికి సత్కారం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ హార్మోనియం, రంగస్థల కళాకారులు చిలకా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నం పిన్నారావు, షేక్ గౌస్ బాషా, షేక్ జానీబాషా అన్నం గణపతి, అన్నం మణికంఠ సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, దేవిశెట్టి భాస్కర్, ఉమ్మలనేని ధర్మరావు, సోమవరపు సాంబశివరావు, నల్లూరి శ్రీనివాస్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నేటి నుండి శాప్ ఆధ్వర్యంలో ఎఎస్ఎన్ క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** నేడు గురువారం నుండి ఎఎస్ఎన్ క్రీడా మైదానంలో శాప్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభమవుతున్నాయి. బుధవారం తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ క్రికెట్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన తెనాలిలో శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని మంచి ఫలితాలు సాధించి తెనాలికి మరిన్ని మంచి మంచి అవార్డులు సాధించి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.



## ప్లాస్టిక్ తయారీ కేంద్రాల్లో తనిఖీలు

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు ఆదేశాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించే కార్యక్రమంలో భాగంగా స్థానిక సుల్తానాబాద్‌లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న ప్లాస్టిక్ తయారీ కేంద్రాలను బుధవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 75మైక్రాన్స్‌లోపు ఉన్న సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఎం.గోపాలరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.హెచ్.నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏ.రామచంద్రరావు, జి.ప్రసాద్, మెప్మా సియం.యం వి.మాధవరావులు పాల్గొన్నారు.



## బీసీ కులగణనే ధ్యేయంగా ఉద్యమిస్తున్నాం

### రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : బీసీ కులగణనే ధ్యేయంగా వివిధ రాష్ట్రాలలోని బీసీ సంఘాలను సమన్వయం చేసుకుంటూ, వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ, హక్కులు సాధించడమే ధ్యేయంగా కృషి చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. స్థానిక బోసురోడ్డులోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం సంఘం జిల్లా ముఖ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం జరగాలంటే బీసీల కులగణనతోనే సాధ్యమవుతుందని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలను దృష్టిలో పెట్టుకొని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నిర్ణయం తీసుకోవాలని కోరారు. విశ్రాంత మేనేజర్ జనరల్ ఎస్ఆర్ సిన్హా నేతృత్వంలో నియమించిన కమీషన్ 2010లో ఇచ్చిన నివేదిక ప్రకారం 31.7కోట్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారని, ఓబీసీలు 13.86కోట్లు, ఎస్సిలు 7.74కోట్లు, ఎస్టీలు 4.25కోట్లు మొత్తం 25.85కోట్లు అంటే 81.5శాతం ఉన్నారని, దేశ జనాభాలో 30శాతం ఉన్నారని, దేశ జనాభాతో పోలిస్తే ఇది 5.4శాతం అని తెలిపారు. వీరికి ఎలా 10శాతం రిజర్వేషన్లు కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనిపై ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. ధర్మాసనంలో చర్చించి తీర్పు వచ్చే వరకు అమలు చేయకుండా నిలుపుదల ఆర్డర్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు తులసి యాదవ్, ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు జి.ఉమామహేశ్వరరావు, మేక వెంకటేశ్వరరావు గౌడ్, తదితరులు పాల్గొన్నారు. కేసనను సత్కరించిన భాజపా నేతలు ఏలూరులో ఓబిసి మోర్చా నిర్వహించే బీసీ సామాజిక చైతన్య సభకు హాజరు కావాలని కోరుతూ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయినంపూడి బాలకృష్ణ గౌడ్, మంగళవారం కార్యాలయంలో ఉన్న కేసన శంకరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బీసీ సమస్యలపై పోరాడుతున్న శంకరరావును వారు సత్కరించారు.



## హాఫ్‌పేటలో ఆలపాటి జనజాగృతి

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** మండలంలోని హాఫ్‌పేట గ్రామంలో బుధవారం మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ తెనాలి ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు జన జాగృతి యాత్ర కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న అరాచకాలు, పెరిగిన నిత్యావసర సరుకులు ధరల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నియోజకవర్గ పార్టీ నాయకులు బోరుగడ్డ అబ్రహం, రుద్రపాటి సుమన్‌బాబు, యనమల అనిత, పిల్లి ప్రభుదాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతన వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు జిలానీ ఎమ్మెల్యే శివకుమార్‌కు కృతజ్ఞతలు

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశీస్సులతో గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులుగా నియమితులైన షేక్ జిలానీ బుధవారం మర్యాద పూర్వకంగా తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పదవికి వన్నె తీసుకొచ్చి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ ఇస్మాయిల్, షేక్ అహమద్, దుబాయ్‌బాబు, తదితర మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీరో యాక్సిడెంట్ లక్ష్యంగా పనిచేయాలి

### - మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు

**పొన్నూరు, నవంబర్ 23,ప్రభాతవార్త:** ఆర్టీసి డ్రైవర్లు జీరో యాక్సిడెంట్ లక్ష్యంగా ముందుకు సాగాలని తెనాలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు సూచించారు. స్థానిక ఆర్టీసి డిపోలో రహదారి భద్రతపై జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. వాహనంలో ఉన్నటువంటి వారిని దృష్టిలో ఉంచుకొని డ్రైవర్లు వాహనాన్ని నడపాలన్నారు. డ్రైవింగ్ నైపుణ్యాలను మెరుగుపరచుకొంటే ప్రమాద రహితంగా ముందుకు సాగడంతోపాటు ఇంధనాన్ని కూడా పొదుపు చేయవచ్చన్నారు. రోడ్డు భద్రతా సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌బి మధుసూధనరావు, ట్రైనింగ్ ఎంవిఐలు సునీల్‌కుమార్, ప్రసాద్, మనీషా, డిపోమేనేజర్ తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలు

**అడవులదీవి(నిజాంపట్నం), నవంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని అడవులదీవిలో శ్రీ సత్యసాయిబాబా 97వ జయంతి వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. అడవులదీవిలోని శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలను జరిపించారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిసేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## వంద సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**అమృతలూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ శత జయంతి నేపద్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 100 సేవా కార్యక్రమాలు ఎన్టీఆర్ సేవా సమితి, మిత్ర బృందం సహకారంతో చేపడుతున్నామని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అమృతలూరు గ్రామంలోని ఉర్దూ పాఠశాల, రెండు అంగన్‌వాడీ కేంద్రాలలోని 50 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనేని హైమావతి జ్ఞాపకార్థం అమృతలూరు ఉపసర్పంచ్ వీరగంథం లక్ష్మీభార్గవి, షేక్ బాజి చేతులమీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, ఆర్ఎంపిలు బాషా, మౌలాలి, దేవరకొండ సుబ్బారావు, మల్లిపెద్ది, సర్విజ్ఞ, బుచ్చికోటయ్య, ఫయాజ్, షరీఫ్, ఆలపాటి రాజేష్, ఇంటూరి విజయ్ భాస్కర్, ఉపాధ్యాయులు రుస్తానా, అంగన్‌వాడీ టీచర్ మియాబి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే తక్కువకు అమ్ముకోరాదు

**కొల్లూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే తక్కువకు అమ్ముకోరాదని ఆర్ఎస్‌టిఎల్ ఎడిఎ కెవి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని కొల్లూరు 3 ఆర్‌బికెలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ వరి ధాన్యంలో తేమ శాతం 17 వచ్చే వరకు ఆరబెట్టాలన్నారు. ఎఒ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రబీ సీజన్‌కు ముందస్తు కావలసిన ఎరువును అన్ని రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ లక్ష్మీనందిని, విఎఎ గోపిరాజు, విఎఎ కల్యాణి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న పంటపై రైతు సంవృద్ధి సదస్సు

**కొల్లూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** రైతులు రబీలో ఎక్కువగా సాగు చేసే మొక్కజొన్న పంటపై అవగాహన సదస్సు హైటెక్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం కొల్లూరులోని క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హైటెక్ కంపెనీ ఎఎస్ఎం హేమంత్‌కృష్ణ మాట్లాడుతూ రైతులందరూ మొక్కజొన్నపంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. అధిక దిగుబడి రావాలంటే సరైన విత్తనం ఎంచుకోవటంతోనే రైతు సఫలం అయితే దిగుబడి అదికంగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విత్తనం నాటే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. గత సంవత్సరం అధిక దిగుబడులు సాధించిన రైతులను మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైటెక్ కంపెనీ టీంమెంబర్స్, కొల్లూరు, వేమూరు మండలాల రైతులు పాల్గొన్నారు.



## వండిన ఖర్చును అందించాలి

**కొల్లూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వేడివేడిగా వండి పెడుతున్న మధ్యాహ్నభోజనంలో మార్పులు చేయటంవల్ల కొత్త మెనూకి అదనంగా ఖర్చవుతుందని దానివల్ల కార్మికులపై భారం పడుతుందని దీనివల్ల అప్పులపాలయ్యే పరిస్థితి వస్తుంది కావున నిత్యావసర సరుకులు పెరుగుదలకు తగ్గట్లు కొత్తమెనూకి చార్జీలు పెంచి ఇచ్చేవిధంగా ఇవ్వాలని తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని కొల్లూరు మండల మధ్యాహ్న భోజన కార్మికులు తహశీల్దార్ ఎ శ్రీనివాసరావుకు సమస్యలతోకూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికుల నాయకురాలు పొన్నగంటి శ్రీదేవి, గుంటూరు రోజారాణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్యసాయిబాబా జయంతి

**తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త :**

శ్రీ సత్యసాయిబాబా 97వ జన్మదిన వేడుకల సందర్భంగా 12వ వార్డు రాజుల కాలనీ శ్రీ సత్యసాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెంచుపేట శబరీ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ భగవాన్ సత్యసాయిబాబా లోక కళ్యాణం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని, వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేసన శంకరరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్ కొర్ర యశోద, నాయకులు కఠారి హరీష్, ఆశ్రమ నిర్వాహకుడు కొల్లా ధర్మకుమార్ తదితరులు పాల్గొన్నారు.



